

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

డిపిఒ మల్లికార్జునరావు

ప్రజాశక్తి - ఉండి

విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి, ఉండి నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి జివికె.మల్లికార్జునరావు హెచ్చరించారు. గురువారం ఉండి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు సమన్వయంతోనే ప్రతిఒక్కరి ఓటును నమోదు చేయగలరన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. కొత్తగా పెళ్లి చేసుకుని వచ్చిన వారి ఓటు, చిరునామా మారిన వారి ఓటు మార్పేందుకు వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఈ నెల 26వ తేదీ నుండి ప్రారంభించే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.



- పూర్తయిన ఖరీఫ్ పంటనష్టం నమోదు ప్రక్రియ
- గ్రామ సచివాలయాల వద్ద జాబితాల ప్రదర్శన
- మరో నాలుగు రోజుల్లో తుదిజాబితా విడుదల
- 90 శాతం భూయజమానుల పేర్లే నమోదు
- ఇ-క్రాప్ పేరుతో కౌలురైతులకు తీరని అన్యాయం

భూయజమానులకే పరిహారం..!

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఖరీఫ్‌లో పంట నష్టపోయిన కౌలురైతులకు తీరని అన్యాయం జరుగుతోంది. పంటనష్టం నమోదులో 90 శాతం భూయజమానుల పేర్లే నమోదయ్యాయి. దీంతో పెట్టుబడి పెట్టి నష్టపోయిన కౌలురైతులకు పంట నష్టపరిహారం అందే పరిస్థితి లేకుండాపోయింది. రెండు జిల్లాలవ్యాప్తంగా ఖరీఫ్‌లో దాదాపు నాలుగు లక్షల ఎకరాలకుపైగా రైతులు వరిసాగు చేశారు. మిచౌంగ్ తుపాను విరుచుకుపడటంతో ముఖ్యంగా వరిసాగుపై తీవ్ర ప్రభావం చూపింది. పెద్దఎత్తున పంట దెబ్బతింది. ప్రాథమిక అంచనాల ప్రకారం దాదాపు లక్షా 30 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తేల్చారు. పూర్తిస్థాయిలో పంటనష్టం నమోదుకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దీంతో ఆ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. అభ్యంతరాల స్వీకరణ కోసం సచివాలయాల వద్ద జాబితాలను ప్రదర్శించారు. అభ్యంతరాల పరిష్కారం అనంతరం జిల్లా ఉన్నతాధికారులకు జాబితా చేరనుంది. ఈ నెల 26వ తేదీకి రెండు జిల్లాల్లో ఎంత పంట నష్టం జరిగిందో స్పష్టత రానుంది. అయితే జిల్లాల్లో వ్యవసాయ శాఖ ప్రదర్శించిన జాబితాలు చూసి కౌలురైతులు లబోదిబోమంటున్నారు. పంట నష్టపోయిన వాస్తవ సాగుదారుని పేర్లు జాబితాలో లేకుండాపోయాయి. ఇ-క్రాప్ ఆధారంగా పంటనష్టం నమోదు ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో అధికారులు అదేవిధంగా ప్రక్రియను పూర్తి చేశారు. ఇ-క్రాప్‌లో భూయజమానుల పేర్లే ఉన్నాయి. దీంతో పంటనష్టం నమోదు జాబితాలోనూ అవే పేర్లను అధికారులు చేర్చారు. మిచౌంగ్ తుపాను దెబ్బకు పొలాలు నేలనంటి నీటిలో నాని దెబ్బతిన్నాయి. ఎకరాకు రూ.30 వేలకుపైగా రైతులు పెట్టుబడులు పెట్టారు. మూడెకరాలు సాగు చేసిన రైతు దాదాపు రూ.లక్ష వరకూ నష్టపోయాడు. పదెకరాలు సాగు చేసిన రైతులు రూ.మూడు లక్షల వరకూ నష్టపోయిన పరిస్థితి నెలకొంది. పంటనష్టం నమోదులో మాత్రం దెబ్బతిన్న కౌలురైతుల పేర్లు చేరలేదు. దీంతో ప్రభుత్వం అందించే సాయం కౌలురైతులకు అందని ద్రాక్షే అని తేలిపోయింది. దీంతో కౌలురైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అధికారులను ప్రశ్నిస్తే మీ భూయజమానితో మాట్లాడుకోవాలని చెబుతున్న పరిస్థితి నెలకొంది. భూయజమానిని అడిగితే వచ్చే సీజన్‌లో పొలం సాగుకు కౌలుకు ఇచ్చే పరిస్థితి లేకుండాపోవడంతో కౌలురైతులు మౌనంగా రోదిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం కౌలుచట్టంలో మార్పులు చేసి కౌలురైతులను కోలుకోలేని దెబ్బతీసింది.



కౌలు రైతులకు న్యాయం జరిగేదెలా

ఖరీఫ్‌లో దెబ్బతిన్న పంటలకు సంబంధించి రూపాయి పెట్టుబడి కూడా భూయజమానులు పెట్టలేదు. అటువంటప్పుడు ప్రభుత్వం అందించే సాయం వాస్తవ సాగుదారులైన కౌలురైతులకు కాకుండా భూయజమానికి ఇస్తే ఏవిధంగా మేలు జరుగుతుందో ప్రభుత్వం చెప్పాలి. ఇదే తరహాలో పంట నష్టపరిహారంతోపాటు బీమా సొమ్ము సైతం భూయజమానుల జేబుల్లోకే వెళ్లిపోయింది. గడిచిన ఏడేళ్లలో జిల్లాలో కౌలురైతుల ఆత్మహత్యలు వందల సంఖ్యలో చోటుచేసుకున్నాయి. దీనికి ప్రధానకారణం పంటను కోల్పోతున్న కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయమూ అందకపోవడమే. ప్రభుత్వం తమను ఆదుకుంటుందనే భరోసా వాస్తవ సాగుదారులైన కౌలురైతులకు లేకుండాపోయింది. రెండు జిల్లాల్లోనూ మూడు లక్షల మంది కౌలురైతులు ఉన్నారు. 80 శాతం సాగు కౌలురైతులే చేస్తున్నారు. దీనిలో పది శాతం మంది కౌలురైతుల పేర్లు కూడా పంటనష్టం నమోదు జాబితాలో చేరలేదు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో కౌలురైతుల్లో తీవ్ర ఆగ్రహజ్వాలలు వ్యక్తమవుతున్నాయి. వైసిపి ప్రభుత్వం కౌలురైతులను పక్కనపెట్టి భూయజమానులకు కొమ్ముకాస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.



మాట్లాడుతున్న గోపీమూర్తి

ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

రెండోరోజు కొనసాగిన సమ్మె - మద్దతు పలికిన ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్


సమగ్రశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఎ) ఉద్యోగుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె గురువారం రెండోరోజు కొనసాగింది. కలెక్టరేట్‌కు వెళ్లే మార్గంలో విస్సాకోడేరు వంతెన వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడుతూ ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.ప్రకాశం, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ భీమవరం డివిజన్ కార్యదర్శి దండు శ్రీనివాసరాజు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. పెండింగ్ జీతాలను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నేతలు టి.నాగేశ్వరరావు, వై.విజయకుమార్ పాల్గొన్నారు. ఎస్ఎస్ఎ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు షేక్ బావాజీ, సిఆర్‌పి నాగలక్ష్మి, శ్రీనివాస్ మాట్లాడుతూ పని భారం పెరిగినందున ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేంద్ర, స్పందన, కాండ్రేగుల శ్రీనివాసు, చినిమిలి నాగార్జున, జగన్నాథం, విజయమోహన్, ఎం.కృష్ణ, జి.సురేష్, తోట బాబు, బి.శ్రీనివాస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్మికుల ధర్నా

స్పెషల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఈ నెల 26 నుండి మున్సిపల్ కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, మండల కార్యదర్శి ఎన్.ఆదినారాయణబాబు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యాన ధర్నా నిర్వహించి అనంతరం స్పెషల్ కమిషనర్ వెంకటరమణకు సమ్మె నోటీసు అందజేశారు. మున్సిపల్ కార్మికులకు జగన్ ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది అందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని నినదించారు. ఈ సందర్భంగా ప్రతాప్, ఆదినారాయణబాబు మాట్లాడగా కార్యక్రమంలో గార రంగారావు, మందులయ్య, కె.కేశవ, అయ్యప్ప, ఎ.రమేష్, అర్జి కృష్ణారావు, గట్టు కుసుమ పాల్గొన్నారు.



సమ్మె నోటీసు అందిస్తున్న నేతలు

మోడీ సర్కార్ తీరును నిరసిస్తూ నేడు ఆందోళనలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పార్లమెంట్‌లో మోడీ సర్కారు నిరంకుశ వైఖరిని ఖండిస్తూ సిపిఎం, సిపిఐ, ఫార్వర్డ్‌బ్లాక్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 22న చేపట్టబోయే ఆందోళనల్లో ప్రజలు పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 141 మంది ఎంపీలను సస్పెండ్ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని పేర్కొన్నారు. దీన్ని నిరసిస్తూ శుక్రవారం నల్లజెండాలు, బెలూన్లతో ఆందోళనలు చేస్తున్నట్లు బలరాం తెలిపారు. పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నా వైసిపి, టిడిపి వ్యతిరేకించకుండా బిజెపికి మద్దతునివ్వడం సిగ్గుచేటని విమర్శించారు.

పేద విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ప్రభుత్వ ప్రోత్సాహంతో పేద విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబులు పంపిణీ రెండో విడత కార్యక్రమాన్ని సిఎం జగన్ గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని స్థానిక పిఎస్ఎం బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పెద్ద టీవీ ద్వారా గ్రంధి శ్రీనివాస్, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎంఎల్‌సి కౌరు శ్రీనివాస్ తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య అనేది ప్రాథమిక హక్కుల్లో ప్రధానమైందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించి విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తుందని అన్నారు. గ్రంధి శ్రీనివాస్ తన చిన్ననాటి విషయాలు గుర్తు చేసుకుని సెయింట్ మేరీస్ పాఠశాలలో చదవాలనేది తన కోరికని, అప్పుడు ఫీజుల చెల్లింపునకు తాహతు లేనందున మున్సిపల్ పాఠశాలలో చదివానని చెప్పారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఐఎఎస్, ఐపిఎస్‌కు ప్రిపేరయ్యే అభ్యర్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నగదును అందజేస్తోందన్నారు. ఎంఎల్‌సి కౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన విద్య ద్వారానే సాధ్యమన్నారు. అనంతరం విద్యార్థులు విప్ గ్రంధి, కలెక్టర్ ప్రశాంతి, ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.శ్రీనివాసులురాజు, డిఇఒ ఆర్.వెంకటరమణ, డివైఇఒ డి.శ్రీరామ్, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, ఎంపిడిఒ కె.వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ గ్రంధి పవన్, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహారాజు, రాష్ట్ర గౌడ సంఘం డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.సుధారాణి, ఉపాధ్యాయులు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న గ్రంధి, ప్రశాంతి, కవురు

అదరం.. బెదరం..!

అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె గురువారం పదో రోజు జిల్లాలో ఉధృతంగా కొనసాగింది. ఓపక్క అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొడుతూ ఎలాగైనా సెంటర్లు నడిపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నా అంగన్వాడీలు ఏమాత్రం జంకకుండా రెట్టించిన పోరాట స్ఫూర్తితో ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. వీరవాసరంలో అంగన్వాడీలు ఎండుగడ్డి తింటూ నిరసన తెలిపారు. భీమవరంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, మొగల్తూరులో మాజీ ఎంఎల్ఎ బండారు మాధవనాయుడు, పలుచోట్ల కాంగ్రెస్, టిడిపి, ప్రజాసంఘాల నేతలు సమ్మె శిబిరాలను సందర్శించి సంఘీభావం తెలిపారు. నరసాపురంలో సమ్మె శిబిరాన్ని ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆయన పాటలు పాడుతూ ఉద్యమం ఆవశ్యకతను వివరించి అంగన్వాడీల్లో మనోధైర్యాన్ని నింపారు.



తాడేపల్లిగూడెంలో..

ప్రజాశక్తి - భీమవరం రూరల్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేదని చెబుతున్న మాటలు అవాస్తవమని, సంక్షేమ పథకాలకు బటన్ నొక్కుతున్న సిఎం జగన్ అంగన్వాడీలకు ఎందుకు బటన్ నొక్కట్లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం విమర్శించారు. అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె గురువారం పదో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన మంతెన సీతారాం మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా అంగన్వాడీలు గర్భిణులు, పేద మహిళలకు సేవలంది స్తున్నారన్నారు. పేదల ప్రభుత్వం గా చెప్పుకునే జగన్‌కు అంగన్వా డీలు కన్పించడం లేదా అని ప్రశ్నించారు. అంగన్వాడీలను కించపరుస్తూ మాట్లాడిన వారు తమ వ్యాఖ్యలు ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి తమ్మిలపూడి వంశీశ్రీనివాస్‌రెడ్డి మాట్లాడగా అంగన్వాడీ ప్రాజెక్టు కార్యదర్శి మహాలక్ష్మి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు, నేతలు ఇంజేటి శ్రీనివాస్, జి.విజయలక్ష్మి, కనకదుర్గ, మేరీ గ్రేస్, సావిత్రి పాల్గొన్నారు.



పెనుమంట్ర: బ్రాహ్మణచెర్వు సెంటర్‌లో

ఆచంట: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం పదో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక కచేరి సెంటర్లో అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. అంగన్వాడీల ఆందోళనకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకార గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అన్నారు. చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపి సమ్మెను విరంపజేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు, అంగన్వాడీలు మైలే విజయలక్ష్మి, నాగలక్ష్మి, శ్రీదేవి, అనంతలక్ష్మి, సుజాత, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

కాళ్ల: పది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అంగన్వాడీ ఆకివీడు సెక్టార్ లీడర్ మార్తమ్మ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్య దర్శులు మండా సూరిబాబు, గొర్ల రామకృష్ణ, అంగన్వాడీలు యడవల్లి చంద్రావతి, ఝాన్సీ రాణి, మాణిక్యం, రాజామణి తదితరులు పాల్గొన్నారు.



మొగల్తూరులో

గణపవరం: అంగన్వాడీలు గురువారం స్థానిక సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బి.రామకోటి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు మండలాధ్యక్షులు ఎం.పెంటారావు, కెవిపిఎస్ మండల కార్యదర్శి చెన్నం చిననాగేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీలను తక్కువ చేసి మాట్లాడిన ఎపి ఫుడ్ కమిషన్ ఛైర్మన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నేతలు కళ్యాణి, జయలక్ష్మి, సీతామహాలక్ష్మి, రాజేశ్వరి, లక్ష్మీ రాధ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

వీరవాసరం: అంగన్వాడీలు సమ్మెలో భాగంగా గురువారం ఎండుగడ్డి తింటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లో చర్చనీయాంశమైందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బల్ల చినవీరభద్రం సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీలు పి.నాగరత్నం, నిర్మల, సత్యవతి, వై.వెంకటలక్ష్మి, నాగ పార్వతి, శాంతికుమారి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సిఎం జగన్ వారిలో భాగమైన అంగన్వాడీల సంక్షేమాన్ని పట్టించుకుని వారి డిమాండ్లు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కళ్యాణి అన్నారు. అంగన్వాడీల సమ్మెకు ఉపాధ్యాయులు, సిఐటియు కార్మికులు సంఘీభావం తెలిపారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నుద్దేశించి డి.కళ్యాణి, యూనియన్ అధ్యక్షురాలు కె.ఝాన్సీరాణి, సహాయ కార్యదర్శి హసీనా, ప్రాజెక్టు అధ్యక్షురాలు దీన స్వరూపరాణి, సిఐటియు పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నేత యడవల్లి వెంకట దుర్గారావు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఉండి: అంగన్వాడీలు ఐక్యంగా పోరు మరింత ఉధృతం చేయాలని సిఐటియు మండలాధ్యక్షులు ధనికొండ శ్రీనివాస్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నుంచి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధనికొండ శ్రీనివాస్, నాయకులు దండు రామలింగరాజు మాట్లాడారు.

పాలకొల్లు: అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ నేతలు గురువారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు మహబూబ్ జానీ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపైనా ఒత్తిడి తీసుకొచ్చేలా కృషి చేస్తామన్నారు. ఎపి కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్, నేతలు పురుషోత్తం, చల్లా సోమేశ్వరరావుతోపాటు కాంగ్రెస్ నేతలు కొలుకులూరి అర్జునరావు, కడలి భాస్కరరావు, భానుప్రకాష్, రుంకాని శ్రీనివాస్ పాల్గొన్నారు.



భీమవరంలో మాట్లాడుతున్న సీతారాం

ఆచంట (పెనుమంట్ర): అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. అంగన్వాడీలు పెనుమంట్ర తహశీల్దార్ కార్యాలయం నుంచి బ్రాహ్మణ చెరువు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించారు. వీరికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్, మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు, సిఐటియు మండల కార్యదర్శి కోడే శ్రీనివాస ప్రసాద్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కేతా పద్మజ, ఎపిటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు పిఎన్‌వి.ప్రసాదరావు, జిల్లా ఉపాధ్యక్షుడు కె.రాంబాబు సంఘీభావం తెలిపారు. కార్యక్రమానికి నేతలు సాయి మహాలక్ష్మి, మౌనిక, సరస్వతి నాయకత్వం వహించారు.

మొగల్తూరు: అంగన్వాడీల పోరాటానికి అండగా ఉంటామని మాజీ ఎంఎల్ఎ బండారు మాధవనాయుడు అన్నారు. అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. అనంతరం అంగన్వాడీలు సిఐటియు జిల్లా నేత తెలగంశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యాన గాంధీబొమ్మ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. కార్యక్రమాల్లో టిడిపి నేతలు మామిడిశెట్టి సత్యనారాయణ, బస్వాని ఏడుకొండలు, కడలి చంటి, దంపనబోయిన సత్యనారాయణ, కవురు రంగ, సిపిఎం నాయకులు ఆదూర్తి సాంబమూర్తి, ఎడ్ల చిట్టిబాబు, అంగన్వాడీ నేతలు పెద్దింట్లు, సారమ్మ, సీత, రేఖ శాంభవి, రాజీ పాల్గొన్నారు.


పోడూరు: అంగన్వాడీలు కవిటం సెంటర్‌లో పాలకొల్లు-మార్టేరు ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటీయు నేత పిల్లి ప్రసాద్, ప్రాజెక్ట్ నేతలు పీతల రాజమణి, జె.ఉమాదేవి, రాయుడు కుమారి, బూరాబత్తుల వెంకట్రావు పాల్గొన్నారు.

ఆకివీడు: సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం చేస్తున్న కుటిలయత్నాలను అంగన్వాడీలు సమైక్యంగా తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ పిలుపునిచ్చారు. సమ్మెకు ప్రజల మద్దతు పెరిగిందని గ్రహించాలని సూచించారు. అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విద్యా విధానంలో టిపి-1, పిపి-2 విధానం ద్వారా జీతాలు పెంచాల్సి వస్తుందనే అభిప్రాయంతోనే జగన్ ఉన్నారన్నారు. ఆ మేరకు ఐసిడిఎస్‌ను బలహీనపరుస్తున్నారన్నారు. ఆ విధానాన్ని నిరసిస్తూ మనం సఫలం కావాలన్నారు. ఐసిడిఎస్ బలోపేతం డిమాండ్‌తో ముందుకెళ్లాలన్నారు. మున్సిపల్ కార్మికులు, ఆపై పంచాయతీ కార్మికుల సమ్మెతో ప్రభుత్వం ముప్పేట దాడి ప్రారంభమవుతుందన్నారు. అవసరమైతే విజయవాడ ముట్టడికి ప్రతిఒక్కరూ సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పెంకి అప్పారావు, కె.తవిటినాయుడు, అంగన్వాడీలు పైడేశ్వరి, దుర్గాదేవి, కనకదుర్గ, లక్ష్మీదుర్గ, కృష్ణకుమారి, సిహెచ్.రామలక్ష్మి పాల్గొన్నారు.

అత్తిలి: అత్తిలిలో అంగన్వాడీలు పదో రోజు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరం వద్ద నుంచి బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని కౌలురైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్, విఆర్‌ఎల నేత మీసాల కృష్ణమూర్తి, సిఐటియు నేత ధర్మేంద్ర, రైస్‌మిల్లు జట్టు వర్కర్స్ యూనియన్ నేతలు సందర్శించి సంఘీభావం తెలిపారు.

తణుకు రూరల్: అంగన్వాడీలు సమ్మెలో భాగంగా గురువారం స్థానిక కోర్టు సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, అంగన్వాడీ యూనియన్ నేతలు వి.వసంతకుమారి, జిఎం.రాజకుమారి మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల ప్రభుత్వ వైఖరి దుర్మార్గంగా ఉందన్నారు. సమస్యలు పరిష్కరించే వరకూ పోరు ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నేతలు గార రంగారావు, ఎన్.ఆదినారాయణబాబు, జి.కనకదుర్గ, ప్రమీల, రజని, మణి మాలతి, మధుషీలా, ఎం.ధనలక్ష్మి, ఎ.కనకమహాలక్ష్మి, మాధవి, జయంతి, రాధ, వరహాలు పాల్గొన్నారు.

పెనుగొండ: తమ సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని అంగన్వాడీ నేత కానూరి తులసి హెచ్చరించారు. సమ్మె శిబిరం నుండి మెయిన్‌రోడ్డు గుండా గాంధీబొమ్మ సెంటర్ వరకూ ప్రదర్శన నిర్వహించి అక్కడ మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడీలతోపాటు సిఐటియు నేతలు ఎస్.వెంకటేశ్వరరావు, నాగిశెట్టి గంగారావు పాల్గొన్నారు.



పాలకొల్లులో..



నరసాపురంలో ఎంఎల్‌సి ఐవి సంఘీభావం

వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఐవి

నరసాపురం టౌన్: అంగన్వాడీల సమ్మెలో భాగంగా గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. సమ్మె శిబిరాన్ని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. ఆయన పాటలు పాడుతూ ఉద్యమం ఆవశ్యకతను వివరించి అంగన్వాడీల్లో మనోధైర్యాన్ని నింపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.త్రిమూర్తులు మాట్లాడగా టిడిపి నేత గుడాల సునీత సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నేతలు జల్లి రామ్మోహన్‌రావు, పొన్నాడ రాము, గుబ్బల చిన్ని, కడలి రవి, వాసా రామలింగం, కోడి లక్ష్మణ, అంగన్వాడీ నేతలు జె.శ్రీలక్ష్మి, రజిని, నిర్మలకుమారి, జి.రాజేశ్వరి, జి.వెంకటలక్ష్మి, జి.విజయలక్ష్మి, బి.నాగలక్ష్మి, ప్రేమకుమారి, రాజేశ్వరి, రత్నకుమారి, ఎ.నీలిమ, కృష్ణవేణి పాల్గొన్నారు.

ఉండి బరిలో మరో బిసి నేత చనుమల్ల?

ప్రజాశక్తి - ఉండి

ఉండి అసెంబ్లీ బరిలో బిసి నేత, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి చనుమల్ల చంద్రశేఖర్ ఉన్నట్లు ఉండిలో జోరుగా ప్రచారం సాగుతోంది. జనసేన ఆవిర్భావం నుంచి పార్టీలో సభ్యునిగా ఉన్న చంద్రశేఖర్ 2017 నుంచి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. టిడిపి ఆవిర్భవించినప్పటి నుంచి ఉండి నియోజకవర్గం టిడిపికి కంచుకోటగా ఉందనేది జగమెరిగిన సత్యం. అయితే ఉండి నియోజకవర్గం 2024 అసెంబ్లీ సీటు కోసం ప్రస్తుత ఎంఎల్ఎ మంతెన రామరాజు, మాజీ ఎంఎల్ఎ శివరామరాజు నువ్వా నేనా అంటూ పోటీ పడడంతో ఉండి నియోజకవర్గం సీటును ఎవరికి కేటాయించాలో తెలియక తలలుపట్టుకుంటోంది టిడిపి అధిష్టానం. నియోజకవర్గంలో టిడిపి క్యాడర్ రెండు గ్రూపులుగా విడిపోవడంతో టిడిపి కంచుకోటను బద్దలుకొట్టి నియోజకవర్గంలో వైసిపి జెండాను ఎగురవేసేందుకు తగిన సమయంగా భావిస్తోంది. గతంలో ఇదే మాదిరిగా జిల్లాలోని తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో అసెంబ్లీ సీటు కోసం మాజీ ఎంఎల్ఎ ఈలి మధుసూదనరావు (నాని), ముళ్లపూడి బాపిరాజు హోరాహోరీగా తలపడగా ఎంఎల్ఎ సీటును బిజెపికి కేటాయించడంతో బిజెపి అభ్యర్థి పైడికొండల మాణిక్యాలరావు ఎంఎల్ఎగా విజయం సాధించి మంత్రి పదవిని సైతం పొందిన విషయం విదితమే. ఇదే రీతిలో ప్రస్తుత ఎంఎల్ఎ మంతెన రామరాజు, మాజీ ఎంఎల్ఎ శివరామరాజు పోటీ పడడంతో జనసేనకు ఉండి సీటు కేటాయిస్తున్నట్లు వదంతులు జోరందుకున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు సీట్లు అధికంగా కేటాయించడంతో ఉండి నియోజకవర్గంలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా బిసిలకు సీటు కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి చనుమల్ల చంద్రశేఖర్ బరిలో నిలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే పుకార్లు షికారు చేస్తున్నాయి. చనుమల్ల చంద్రశేఖర్ ఆర్థికంగా బలమైన వ్యక్తే కాకుండా ఉండి నియోజకవర్గంలోనే తన వ్యాపార సంబంధాలు ఇటీవల ఎక్కువగా జరపడం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో సన్నిహిత సంబంధాలు ఉండడంతో చంద్రశేఖర్ పేరు పరిశీలనలో ఉన్నట్లు భోగట్టా. బీసీల్లో ఎక్కువ ఓటింగ్ శాతం ఉన్న తూర్పు కాపు వర్గానికి చెందిన వ్యక్తి కావడం చంద్రశేఖర్‌కు అదనపు బలమని పలువురు అభిప్రాయపడుతున్నారు. చనుమల్ల చంద్రశేఖర్‌కు ఉండిలో తూర్పు కాపు నేతలతో సత్సంబంధాలు ఉండడం, ఆయన బంధువులు సైతం ఉండిలోనే స్థిరపడడమే కాకుండా వారు కూడా రాజకీయరంగంలోనే ఉండడంతో చంద్రశేఖర్ విజయం సునాయాసమవుతుందని పలువురు అంచనా వేస్తున్నారు. ఉండి నియోజకవర్గంలో తూర్పు కాపు ఓటింగ్ సుమారు 25000 ఉండగా బిసి ఓటింగ్ సుమారు లక్షా ఇరవై వేలు పైచిలుకు ఉండగా కాపు ఓటింగ్ 40,000 ఉండడంతో జనసేన ఉండి అసెంబ్లీ అభ్యర్థిగా చనుమల్ల చంద్రశేఖర్‌ను నిలిపితే వీరందరూ జనసేనకు మద్దతు తెలిపి అభ్యర్థిని గెలిపించుకుంటామని బిసిలు బాహాటంగానే చెప్పడం విశేషం.


పవన్‌కళ్యాణ్‌తో చనుమల్ల చంద్రశేఖర్


ఆకివీడు : తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న విఆర్‌ఎలు

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - ఆచంట (పెనుమంట్ర)

తెలంగాణ ప్రభుత్వం వలే మన రాష్ట్ర ప్రభుత్వం విఆర్‌ఎలకు పే స్కేల్ ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి కోడే శ్రీనివాస ప్రసాద్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ దండు అశోక్‌వర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోడే శ్రీనివాస్‌ప్రసాద్ మాట్లాడుతూ విఆర్‌ఎలకు ప్రమోషన్ కల్పించాలని కోరారు. 2018 నుంచి రావాల్సిన డిఎలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కూనపూడి సుబ్బరాజు, విఆర్‌ఎ మండల అధ్యక్షుడు జాన్ మోషే, కార్యదర్శి గంటా శ్రీను, ట్రెజరర్ వి.ఏసుబాబు, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆకివీడు : రెవెన్యూ గ్రామ సహాయకుల జీతాలు వెంటనే పెంచాలని సిఐటియు పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దార్ ఎం.విజయలక్ష్మికి తవిటినాయుడు ఆధ్వర్యంలో విఆర్‌ఎలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తవిటినాయుడు మాట్లాడారు. సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో విఆర్‌ఎలు పిఎస్‌ఎ సత్యనారాయణ, యు.రాజు పాల్గొన్నారు.

నరసాపురం టౌన్ : విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎమ్‌డి ఫాజిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ విఆర్‌ఎలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో విఆర్‌ఎ సంఘం నేతలు మాణిక్యాలరావు, వి.నాగేంద్ర, కె.నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఎస్‌ఐగా ఆకివీడు యువకుడు ఎంపిక

ఆకివీడు : ఎపి పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగానికి ఆకివీడు మండలానికి చెందిన యువకుడు ఎంపికయ్యారు. మండలంలోని కుప్పనపూడి గ్రామానికి చెందిన సరిది సూర్యనారాయణ, శేషవేణి దంపతుల కుమారుడు నాగ శేష సాయి మణికంఠ ఎస్‌ఐగా ఎంపికైనట్లు అతని ప్రోత్సాహక గురువు చందన ప్రభాకరరావు తెలిపారు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన సాయి ఎస్‌ఐ పరీక్షల్లో గెలిచి ఎంపికైనట్లు ప్రభాకరరావు ప్రకటించారు.

తప్పుడు కేసులను ఖండిస్తున్నాం : ఆరిమిల్లి

తణుకు: భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తుంటే మంత్రి కారుమూరి తమ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నామని మాజీ ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో టిడిపి, జనసేన కలిసి ప్రతి ఇంటికి వెళ్లి పథకాలు వివరిస్తున్నట్లు తెలిపారు. మంత్రి కారుమూరి పోలీసులను అడ్డుపెట్టుకుని టిడిపి, జనసేన నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని తెలిపారు. ఇది సరికాదని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి వెంకట సుధాకర్, నాయకులు బసవ రామకృష్ణ కలగర వెంకటకృష్ణ పాల్గొన్నారు.

వైసిపి యువజన జిల్లా ప్రధాన కార్యదర్శిగా కృష్ణాజీ

పాలకొల్లు: వైసిపి యువజన జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొంతేరుకు చెందిన పెన్మెత్స కృష్ణాజీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపి, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీని గురువారం కృష్ణాజీ మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణాజీని గుడాల గోపి, తాతాజీ, జిల్లా యువజన వైసిపి అధ్యక్షులు విన్సన్‌బాబు సత్కరించారు. అనంతరం ఆయన క్షీరా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పాలక మండలి ఛైర్మన్ కొరాడ శ్రీనివాస్, ఇఒ యార్ల సూర్యనారాయణ తదితరులు కృష్ణాజీకి స్వామివారి శేషవస్త్రాలను బహూకరించి అభినందించారు. అలాగే వేంకటేశ్వరస్వామిని కృష్ణాజీ, వైసిపి నాయకులు దర్శించుకున్నారు. పాలకమండలి ఛైర్మన్ జోగి వెంకటేశ్వరరావు, ఇఒ ముద్దర్ల శ్రీనివాస్ ఆయనను స్వామివారి సన్నిధిలో సత్కరించారు. నేతలు ఉసికెల శ్రీనివాస్, గంటా నరేష్, రేలంగి శ్రీనివాస్, పిల్లా అప్పాజీ, కొరు బాలాజీ, జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, కడలి శ్రీనివాస్, నాని పాల్గొన్నారు.


కృష్ణాజీని సత్కరించిన గోపి

బాలాజీకి సత్కారం

ఉండి: జిల్లా వైసిపి యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చెరుకువాడ గ్రామానికి చెందిన చేబ్రోలు బాలాజీని గురువారం స్థానిక వైసిపి నేత బదుగు బాలాజీ ఆధ్వర్యంలో నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బదుగు బాలాజీ మాట్లాడుతూ కష్టపడే వారికి వైసిపిలో సముచిత స్థానం దక్కుతుందనడానికి చేబ్రోలు బాలాజీ చక్కటి ఉదాహరణ అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి 2024 ఎన్నికల్లో నియోజకవర్గంలో పివిఎల్ నరసింహారాజును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బాలాజీ మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రుద్రరాజు కృష్ణంరాజు వర్మ, ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, ఎంపిటిసి వీరమల్లు సత్యవతి, నాయకులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ అభినందనీయం

తాడేపల్లిగూడెం: విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమని ఎపి నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జికెకె.శాస్త్రి కొనియాడారు. నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పదోలే ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యా సంస్థలోని ప్రయత్నం క్లబ్ సౌజన్యంతో గురువారం పట్టణంలోని కోడి వెంకట్రావు మున్సిపల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మాగంటి అన్నపూర్ణమ్మ ఉన్నత పాఠశాల, పెంటపాడులోని జెడ్‌పి ఉన్నత పాఠశాల, పోస్ట్ బేసిక్, ఎస్‌టిబిఎస్, కె.పెంటపాడులోని జెడ్‌పి ఉన్నత పాఠశాలల్లో పేద తరగతి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీన్‌లు శాస్త్రి, డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ జివి.దినేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విషయమని, భవిష్యత్తులోనూ ఇదే పంథాతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు వి.సందీప్, డాక్టర్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దిరాజుకు డాక్టరేట్

పాలకొల్లు : ప్రముఖ కవి, అంబేద్కర్ సాహితీ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోలాటి చినపెద్దిరాజుకు డాక్టరేట్ లభించింది. రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లా సన్ రైజ్ యూనివర్సిటీ నుంచి సామాజిక, సాహితీ సేవలకు గుర్తింపుగా ఈ డాక్టరేట్‌ను ఆయనకు అందజేశారు. విశాఖపట్నం సెంట్రల్ లైబ్రరీలో జరిగిన సమావేశంలో విశాఖ మాజీ మేయర్ దాడి సత్యనారాయణ, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఆలపాటి, సంగీత్ సెఫ్టినేశ్వర్, సినీ నటుడు రవితేజ (జూనియర్), చిన్నారావు ఫౌండేషన్ ఛైర్మన్ దోమన చిన్నారావు చేతుల మీదుగా అందుకున్నారు.


పెద్దిరాజుకు డాక్టరేట్ అందిస్తున్న ప్రతినిధులు

ఎన్నికలపై సిబ్బందికి శిక్షణ

భీమవరం రూరల్ : గురువారం జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికలు - 2024 ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు, డిప్యూటీ తహశీల్దార్ ఎన్నికలు తదితర సిబ్బందికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు, సిబ్బంది పాత్ర కీలకమైనదన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ పిడి ఎస్‌విఎస్.ప్రసాద్, సహాయ ఆడిట్ ఆఫీసర్ డి.సావిత్రి, సెక్షన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ


మొగల్తూరు : విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ప్రసాదరాజు

ప్రజాశక్తి - మొగల్తూరు

సాంకేతికతను పెంచేందుకు విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌లు పంపిణీ చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మొగల్తూరులోని పెనుమత్స రంగరాజు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మొగల్తూరు, ముత్యాలపల్లిలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సర్కారు బడుల్లో విద్యను సాంకేతికీకరణ బాట పట్టించడానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతిస్తోందన్నారు. నరసాపురం నియోజకవర్గంలో 1986 మంది విద్యార్థులకు రూ.కోటీ 78 లక్షల విలువ గల ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిన్న చదువుల నుండి పెద్ద చదువులు వరకూ ప్రభుత్వమే అన్నీ భరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎడ్యుకేషన్ డైరెక్టర్ వేణుమాధవరెడ్డి, జెడ్‌పిటిసి తిరుమాని బాబ్జీ, సర్పంచి పడవల మేరీ, ఎంపిటిసి అయితం ధనలక్ష్మి పాల్గొన్నారు.

గణపవరం : సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా అర్ధవరంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల పరిషత్ అధ్యక్షులు దండు వెంకటరామరాజు అధ్యక్షత వహించారు. సభలో పాల్గొన్న ఎంఇఒ పి.శేషు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు దండు రాము మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచి ఉదయ భాస్కరరావు, జెడ్‌పిటిసి సోమలక్ష్మి పాల్గొన్నారు.

ఉండి : విద్యార్థులు ప్రభుత్వం ఇచ్చే ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు శ్రీహరి నారాయణరాజు ట్యాబ్‌లు పంపిణీ చేసి మాట్లాడారు. అలాగే సర్పంచి కమతం సౌజన్య బెనర్జీ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, నాయకులు రణస్థుల మహంకాళి, మండల అధ్యక్షులు పెన్మెత్స ఆంజనేయరాజు, కమతం బెనర్జీ, వర్రే మునలయ్య, బొక్కా శ్రీనివాస్ పాల్గొన్నారు.

వధువు మృతదేహం లభ్యం

రహదారిపై మృతురాలి బంధువుల ధర్నా

ప్రజాశక్తి - పెనుగొండ

సిద్ధాంతం బ్రిడ్జిపై నుంచి గోదావరిలో దూకి గల్లంతైన నవ వధువు సత్యవాణి మృతదేహం గురువారం తెల్లవారుజామున లభ్యమైంది. అయితే భర్తే ఆమెను చంపేసి ఉంటాడని, అతనిని కఠినంగా శిక్షించాలని మృతురాలి బంధువులు బ్రిడ్జి వద్ద రహదారిపై ధర్నా చేపట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి. పెనుగొండ మండలం వడలి గ్రామం జాంపేటకు చెందిన కోరాడ సత్యవాణి (19)కి ఈ నెల 15వ తేదీన అన్నవరప్పాడు వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఇరగవరం మండలం మోర్త గ్రామానికి చెందిన కైలా శివరాకృష్ణతో వివాహమైంది. అయితే 19వ తేదీ మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు రావులపాలెం సినిమాకు వెళ్తున్నామని చెప్పి ద్విచక్ర వాహనంపై బయటకొచ్చారు. ఏంజరిగిందో గాని సిద్ధాంతం బ్రిడ్జి వద్ద వారు గోదావరిలో దూకారు. వరుడు ఈదుకుంటూ బయటికొచ్చాడు. వధువుల గల్లంతైంది. గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో సత్యవాణి మృతదేహం లభ్యమైంది. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తమ పిల్లను శివరామకృష్ణ చంపేసి ఉంటాడని మృతురాలి బంధువులు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కొట్టి చంపారా, గోదారిలో తానే దూకిందా, పోస్టుమార్టం రిపోర్టర్ వచ్చిన తరువాత చెబుతామని నరసాపురం డిఎస్‌పి రవి మనోహరాచారి, సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ రమేష్ తెలిపారు.


సత్యవాణి మృతదేహం

ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఆచంట

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు రాష్ట్రమంతా ఒక పండుగలా జరుపుకుంటున్నారని వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ కుమార్ అన్నారు. గురువారం ఆచంటలో నాయకులు, అభిమానుల మధ్య ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు, వృద్ధులకు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసిపి నేతలు ఉల్లం జ్యోతి రామానుజం, తప్పెట్ల విజయకుమారి వెంకట్రావు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఆచంట, కొడమంచిలి, కందరవల్లి, వల్లూరు, పెనుమంచిలి, ఆచంట వేమవరం, అయోధ్యలంక, శేషమ్మ చెరువు గ్రామ పంచాయతీలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు, పేదలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య, గ్రామ సర్పంచులు కోట సరోజినీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కొడమంచిలి పంచాయతీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. సర్పంచుల ఛాంబర్ మండల మండల అధ్యక్షులు సుంకర సీతారామ్ మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ జాయింట్ కార్యదర్శి పాస్టర్ బి.డేవిడ్ రాజు, రైతు సంఘం అధ్యక్షులు సుబ్బారావు, పాల్గొన్నారు.

ఉండి : సిఎం జగన్ వేడుకలను ఉండిలో వైసిపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గులిపల్లి అచ్చారావు, కళ్యాణ్ వర్మ, రణస్థుల మహంకాళి పాల్గొన్నారు.

మొగల్తూరు : స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో పార్టీ పట్టణ అధ్యక్షులు కుక్కల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ కట్‌చేసి ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచి బోణం నరసింహారావు, డి.దొరబాబు పాల్గొన్నారు.

సిఎం జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఉపసర్పంచి బోణం నర్సింహారావు మామిడితోటలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడకలు, పంచాయతీ, సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, నాయకుల సమక్షంలో సర్పంచి పడవల మేరీ, ఉపసర్పంచి బోణం నర్సింహారావు, జెడ్‌పిటిసి సభ్యుడు తిరుమాని బాపూజీ కేక్‌కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. నాయకులు మోటుపల్లి రామ్‌భాస్కరరావు, రేవు రాంబాబు పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : పేదలకు మేలు చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని త్యాగరాజు భవనంలో ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు.

కాళ్ల : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు ఆధ్వర్యంలో పెదఅమిరంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు గోకరాజు రామరాజు నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. పివిఎల్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరంలో సుమారు 200 మందికి పైగా రక్తదానం చేశారు. అనంతరం 120 మందిపైగా వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోకరాజు రామరాజు మాట్లాడారు. కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి శ్రీనివాసు రాజు (వాసు), పెద అమిరం గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు, కోపల్లె సొసైటీ ఛైర్మన్ వేగేశ్న జయ రామకృష్ణంరాజు పాల్గొన్నారు.


కాళ్ల : పెదఅమిరంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న గోకరాజు రామరాజు

పాలకొల్లు : స్థానిక పార్టీ కార్యాలయంలో జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్‌ను వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపి కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. గోపి రక్తదానం చేశారు. కార్యక్రమంలో టిటిడి సభ్యులు మేకా శేషుబాబు, వైసిపి నేతలు చెల్లెం ఆనందప్రకాష్, గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ పాల్గొన్నారు. గాంధీ బొమ్మ సెంటర్లో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

పాలకోడేరు: కోరుకొల్లులో అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్, తణుకు నియోజకవర్గ వైసిపి పరిశీలకులు మంతెన యోగీంద్ర కుమార్ బాబు అధ్యక్షతన ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోరుకొల్లు గ్రామ సర్పంచి మంతెన భారతి, ఉపసర్పంచి చంటిరాజు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నరసాపురం టౌన్ : ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు ప్రభుత్వ చీఫ్‌విప్ క్యాంపు కార్యాలయం వద్ద ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రసాదరాజు కట్‌చేశారు. అనంతరం స్థానిక సర్ ఆర్థర్ కాటన్ పార్కులో సచివాలయ ఉద్యోగులు ఏర్పాటు చేసిన సిఎం జగన్ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ జయరాజు, వైస్ ఛైర్ పర్సన్ కామన నాగిని, కౌన్సిలర్స్ సిర్రా కాంతమ్మ, జిలెళ్ల దిలీప్ పాల్గొన్నారు.

హైస్కూళ్లలో చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి మూఢ విశ్వాసాలను పారద్రోలడానికి 33 సంవత్సరాల నుంచి చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు చింతపల్లి ప్రసాదరావు గురువారం తెలిపారు. భీమవరం అర్బన్, రూరల్ మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు భీమవరం ఎస్ఎస్‌బివిఆర్ఎం హైస్కూల్ వద్ద ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో జెవివి కార్యదర్శి, చెకుముకి జిల్లా కన్వీనర్ రేపాక వెంకన్నబాబు, భీమవరం అర్బన్, రూరల్ కన్వీనర్లు ఎం.సోమేశ్వరరావు, ఎ.లోకేశ్వర రావు, జిల్లా కార్యదర్శి అలుగు జాన్సన్, జెవివి నాయకులు జ్యోత్స్న, రామభద్రరాజు పాల్గొన్నారు. భీమవరం రూరల్ మండలంలో కొవ్వాడ హైస్కూల్ ప్రథమ, ద్వితీయ స్థానం, చినఅమిరం హైస్కూల్, తాడేరు హైస్కూల్ తృతీయ స్థానం, భీమవరం రూరల్ ప్రయివేట్ స్కూల్స్‌లో విశ్వకవి స్కూల్ ప్రథమ, విష్ణు స్కూల్ ద్వితీయ, విజ్ఞాన భారతి స్కూల్ తృతీయ స్థానం సాధించాయి. భీమవరం మున్సిపల్ స్కూల్స్‌కు పిఎస్ఎం గర్ల్స్ హై స్కూల్ ప్రథమ, ఎఆర్‌కెఆర్ స్కూల్ ద్వితీయ, ఎస్‌హెచ్‌బిఆర్ఎం స్కూల్ తృతీయ స్థానంలో నిలిచాయి. ప్రథమ స్థానం పొందిన నాలుగు టీంల విద్యార్థులు జనవరి 7వ తేదీన భీమవరంలో జరిగే జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొనాలని కన్వీనర్ రేపాక వెంకన్న బాబు తెలిపారు.

కాళ్ల : పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని మండల కన్వీనర్ బిఆర్ఎంకె.స్వామి అన్నారు. కాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ గురువారం నిర్వహించారు. కలవపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రయివేట్ పాఠశాల నుండి అభ్యాస్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు స్వామి తెలిపారు. మండలం నుండి ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, మూడు ప్రయివేటు పాఠశాలల నుండి విద్యార్థులు విచ్చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణంరాజు మాట్లాడారు. కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన కాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లక్ష్మీనారాయణ శాస్త్రి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు బిఆర్ఎంకె.స్వామి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, విష్ణుప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

వైసిపి పంచాయతీరాజ్ జిల్లా కార్యదర్శిగా నాగరాజు



అత్తిలి: వైసిపి పంచాయతీరాజ్ విభాగం జిల్లా కార్యదర్శిగా అత్తిలి మండలానికి చెందిన గంటా నాగరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, అత్తిలి ఎఎంసి ఛైర్మన్ బుద్ధరాతి భరణి, వైసిపి మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

30, 31 తేదీల్లో బాలోత్సవాన్ని విజయవంతంచేయాలి

భీమవరం రూరల్: ఈ నెల 30, 31వ తేదీల్లో జరిగే బాలోత్సవాల్ని విజయవంతం చేయాలని బాలోత్సవాల కమిటీ చీఫ్ అడ్వయిజర్ చెరుకువాడ రంగసాయి కోరారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ బాలోత్సవం ఉపయోగ పడుతుందన్నారు రిటైర్డ్ ఎంప్లాయిస్, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. భీమవరం చుట్టుపక్కల ఆరు మండలాలు స్కూల్స్ పిల్లలు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో భీమవరం బాలోత్సవ అసోసియేట్ అధ్యక్షుడు జి.జేమ్స్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య, కల్చరల్ విభాగం కన్వీనర్ చైతన్యప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అల్లూరి అరుణ్, సహాయకార్యదర్శి జి.ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

చేతివృత్తిదారుల అభ్యున్నతే లక్ష్యం

కలెక్టరు పి.ప్రశాంతి

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

సాంప్రదాయ చేతివృత్తిదారుల అభ్యున్నతే లక్ష్యంగా పిఎం విశ్వకర్మ యోజన పథకం ఏర్పాటు చేశారని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి కోరారు. గురువారం సీతారామపురంలో లేసుపార్కులో పిఎం విశ్వకర్మ పథకంలో భాగంగా టైలరింగ్, చేపల వేటకు ఉపయోగించే నెట్ తయారీ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. సాంప్రదాయ చేతి వృత్తుల వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పిఎం విశ్వకర్మ యోజన అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి 5 రోజులు వ్యాపారాభివృద్ధిలో శిక్షణ కల్పించడంతో పాటు, శిక్షణకాలంలో రోజుకు రూ.500, రవాణా ఖర్చులు నిమిత్తం మరో వేయి రూపాయలు ప్రోత్సాహకం లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. శిక్షణ అనంతరం రూ.15 వేలు విలువచేసే పనిముట్ల కిట్లను అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ పి.చంద్రమౌళి, ఆర్‌డిఒ ఎం.అచ్యుత అంబరీష్, ఎన్ఎస్‌బిసి సీనియర్ ఎనలిస్ట్ హిరణ్య పాల్గొన్నారు.

భీమవరంలో నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భీమవరం వారి సహకారంతో గురువారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు రెటీనా, కాట్రాక్ట్, గ్లూకోమా మొదలకు పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన వైద్య సలహాలు అందజేశారు. సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కొప్పర్తి సురేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎబిఎస్ఆర్.మనోహర్, ఎకడమిక్ డీన్ కె.భాస్కరరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IV ADDL.DISTRICT AND SESSIONS JUDGE, TANUKU
D.O.P,NO.47/2023

Between:
Myle Ambetkar ...*Petitioner*
AND
Myle (Nethala) Padma ...*Respondent*
To:
Myle (Nethala) Padma, W/o Ambetkar, C/o Nethala Muthyya, ANDALURU, Veeravasaram, Mandal, W.G.Dt (A.P).

పిటీషనరు తరుపున చేయించిన ప్రకటన

యిందుమూలముగా రెస్పాండెంటుకు తెలియజేయునది పై నెంబరు పిటీషన్‌లో కోర్టు ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు నోటీసులను పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసియున్నారు. కావున మీరు **ది. 05-01-2024 వ తేదిన ఉదయం గం॥ 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హజరై అభ్యంతరరములు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షములో పిటీషను విచారించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఎ.వి.సత్యనారాయణ
తణుకు పిటీషనరు తరపు అడ్వకేటు, తణుకు
18-12-2023 సెల్: 9494338899

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 121/2008

Between:
వాది: మోకా సత్యనారాయణరాజు వర్మ
ప్రతివాదులు: మోకా కిషోర్ వర్మ, వగైరా

10వ ప్రతివాది అడ్రసు: నడకుదుటి నాగమణి, W/o. పాండురాజు (లేటు), వయస్సు 60 సం॥లు, గృహిణి, R/o. కొత్తపూసలమూరు, భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, BJCJC.

11వ ప్రతివాది అడ్రసు: బర్రి పద్మ, D/o. పాండురాజు (లేటు); వయస్సు 40 సం॥లు, గృహిణి, R/o. బంటుమిల్లి, కృష్ణా జిల్లా, BJCJC.

పై నెంబరు దావాలో మీకు జారీ కావలసిన దావా సమనులు చాలా పర్యాయములు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను పంపించినప్పటికి మీరు తీసుకొనక నిరాకరించినందున **ది. 10-01-2024 తేదీన ఉదయం 10.00 లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలియపరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

PODUGU SRINIVASA RAO
PODUGU ANURADHA
PODUGU SAI HARIKESH
భీమవరం Advocates, Bhimavaram
ది.21-12-2023 Cell: 9849154471

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు వారి కోర్టులో
E.P. No. 79/2020 in O.S. No. 365/2009

బిట్వీన్:
M/s. శ్రీరామ్ చిట్స్ (P) Ltd., ఏలూరు బ్రాంచి ...డిక్రీ హోల్డర్
అండ్
K.D.A.Rama Krishna మరియు యితరులు ...జె.డి.ఆర్స్

యిందు పై నెంబరు ఇ.పి గ్రంధములో ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని పై కోర్టులో వేలం వేయబడును. యావన్మంది పాటలో పాల్గొనవచ్చును. వేలము **ది. 08-01-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పబ్లికేషన్ ద్వారా తెలియపర్చడమైనది.

షెడ్యూలు

West Godavari District, Eluru Mandal, Eluru Sub Registrar, Tangellamudi Village vacant site in R.S. No. 59/11 and an extent of 323-4-0 sq.yards out of full extent Ac. 4-08 cents bearing Door No. 1-114 bounded by:
EAST: 24 ft Road - 42.0 ft. **SOUTH:** Site of Polagani Gopala Krishna - 67.0 ft. **WEST:** Kadiyala Chandrayya and others site - 44.9 ft. **NORTH:** Bellamkonda Venkateswara Rao site - 67.3 ft.
Vacant site with all easementary rights.
DHR Value: Rs. 15,00,000/-
Amin Value: Rs. 50,00,000/-

(అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.N.R.GOPAL
Eluru Advocate, Eluru
21-12-2023 Cell: 9949885456